మధ్యవర్తిత్వంతో త్వరితగతిన పరిష్కారం

శ్రీకాకుళం లీగల్ : మధ్యవర్తిత్వం వల్ల త్వరితగతిన కేసుల పరిష్కారానికి అవకాశం ఉంటుందని మూడో అదనపు జిల్లా జడ్జి సిహెచ్.వివేక్ ఆనంద్ శ్రీనివాస్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. స్థానిక జిల్లా బార్ అసోసియేషన్ హాల్‌లో మధ్యవర్తిత్వంపై న్యాయ అవగాహనా సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరు పార్టీలూ మధ్యవర్తిత్వం ద్వారా వారి సమయం, కోర్టు కాలాన్ని వృథా కాకుండా ఉంటుందన్నారు. వాహన ప్రమాదాల్లో బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సదస్సులో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.ఈశ్వరరావు, కార్యదర్శి కె.అన్నంనాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల సమరం

- 14న నీటి సంఘాలకు, 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఎన్నికలు
- నోటిఫికేషన్ విడుదల చేసిన జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్
- ఎన్నికల ఏర్పాట్లలో జలవనరులశాఖ అధికారులు
- 347 మంది ఎన్నికల అధికారుల నియామకం

సాగునీటి సంఘాల ఎన్నికల సమరం తెరలేచింది. సాగునీటి సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ బుధవారం వెలువరించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఉండడంతో కలెక్టర్ తరుపున జెసి ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. సాగునీటి సంఘాలకు ఈనెల 14న, డిస్ట్రిబ్యూటరీ సంఘాలకు 17న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. మొత్తం 347 మంది ఎన్నికల అధికారులను నియమించారు. ఏయే సంఘాలకు ఎక్కడ ఎన్నిక నిర్వహించనున్నారో ఓటర్లకు సమాచారమిచ్చారు. వాస్తవానికి ఈ ఎన్నికలు ఈనెల 8వ తేదీన జరగాల్సి ఉండగా, ప్రభుత్వం అకస్మాత్తుగా వాయిదా వేసింది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

సాగునీటి సంఘాలకు సాఫీగా ఎన్నికలు నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో రెండు ప్రాజెక్టు వంశధార, నారాయణపురం వాటర్ యూజర్స్ కమిటీలు, 21 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయి. వీటితోపాటు మైనర్ వాటర్ యూజర్ అసోసియేషన్లు, 255 మేజర్ వాటర్ యూజర్ అసోసియేషన్లు 97 ఉన్నాయి. జిల్లాలో మీడియం వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఏమీ లేవు. వీటిలో వాటర్ యూజర్స్ అసోసియేషన్లకు ఈనెల 14 తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నిక సైతం అదే రోజున జరుగనుంది. 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీ, ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలకు తేదీ ప్రకటించాల్సి ఉంది. జిల్లాలోని 30 మండలాల పరిధిలోని ఓటర్ల జాబితాలను ఇప్పటికే తహశీల్దార్ కార్యాలయాల్లో ప్రదర్శించారు. జిల్లాకు సంబంధించి మొత్తం 4,57,900 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుష 3,42,594 ఓటర్లు మంది, మహిళా ఓటర్లు 1,15,306 మంది ఉన్నారు.

ఆమదాలవలస : కొర్లకోట సచివాలయంలో నోటిఫికేషన్‌ను అతికిస్తున్న అధికారులు

ఎన్నిక ప్రక్రియ సాగేదిలా...

ఓటర్లు అయిన రైతులంతా కలిసి వాటర్ యూజర్స్ అసోసియేషన్ (డబ్ల్యుయుఎ) సభ్యులను ఎన్నుకుంటారు. జిల్లాలో మేజర్, మైనర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ కమిటీలో 12 మంది సభ్యులు ఎన్నికవుతారు. మైనర్ వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లో ఆరుగురు ఎన్నిక కానున్నారు. ప్రతి కమిటీ నుంచి ఎన్నికైన సభ్యులంతా అందులో ఇద్దరిని అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకుంటారు. యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన వారంతా జిల్లాలోని 21 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు సంబంధించిన అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులంతా కలిసి వంశధార, నారాయణపురం ప్రాజెక్టులకు సంబంధించిన చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఓటర్లు చేతులెత్తే ప్రక్రియ ద్వారా ఎన్నిక నిర్వహిస్తారు. ఎక్కడైనా గందరగోళం ఏర్పడి ఎన్నిక జరగకపోతే ఉన్నతాధికారులు తీసుకునే నిర్ణయం ప్రకారం ముందుకు సాగుతారు.

పదవులపై కూటమి నాయకుల దృష్టి

ప్రభుత్వం అధికారంలో ఉండడంతో కూటమి పార్టీలైన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సాగునీటి సంఘాల పదవులపై ఆసక్తి కనబరుస్తున్నారు. సాగునీటి సంఘాలకు రాజకీయ పార్టీలతో సంబంధం లేకపోయినా, తమ పార్టీ నాయకులే పదవులు దక్కించుకునే కూటమి నాయకులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. 2014-19 కాలంలో నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కేవలం టిడిపి సానుభూతిపరులు మాత్రమే దక్కించుకోగా, ఇప్పుడు జనసేన, బిజెపి కూడా అందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాయి. ప్రభుత్వం అధికారంలో ఉండడంతో పదవులు వస్తే ప్రాధాన్యం ఉంటుందని భావిస్తున్న నాయకులు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవుల కోసం పోటీ పడుతున్నారు. వంశధార, నారాయణపురం ప్రాజెక్టు కమిటీలకు చైర్మన్లుగా ఎన్నికైతే ప్రోటోకాల్ అమలుతో పాటు వ్యవసాయ, నీటిసలహా మండలి, జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ, జెడ్‌పి సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు అవకాశం కలుగుతుంది. దీంతో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పదవులను దక్కించుకునేందుకు కూటమి నేతలు తీవ్రంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు.

అమరావతిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్.

\- ప్రజాశక్తి, విజయవాడ

16న పాల రైతుల సదస్సు

- తగ్గించిన పాల సేకరణ ధరను పెంచాలి
- రైతు, కౌలురైతుల సంఘాల నాయకులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

విశాఖ డెయిరీ తగ్గించిన ఆవు పాల సేకరణ ధరను పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన శ్రీకాకుళంలో పాల రైతుల సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహనరావు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ తెలిపారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ విశాఖ డెయిరీ ఆవు పాల సేకరణ ధర లీటరుకు రూ.నాలుగు వరకు తగ్గించడం వల్ల పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పశువులకు వైద్య, దాణా ఖర్చులు పెరిగిపోయి పాలు ధర గిట్టుబాటు కావడం లేదన్నారు. ఈ తరుణంలో ధర పెంచాల్సింది పోయి తగ్గించడం అన్యాయమన్నారు. అక్టోబర్ 29వ తేదీన విశాఖ డెయిరీ కేంద్ర కార్యాలయం వద్ద పాల రైతుసంఘం ఆధ్వర్యాన ధర్నా సమయంలో సమస్యల పరిష్కారానికి డెయిరీ జిఎం హామీనిచ్చినా, నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. రైతుల శ్రమతో అభివృద్ధి చెందిన డెయిరీకి రూ.వేల కోట్ల ఆస్తులు సమకూరినా, మార్కెట్‌లో మంచి బ్రాండ్ ఇమేజ్ వచ్చినా... అభివృద్ధిలో వచ్చిన ఫలాలు రైతులకు దక్కకుండా దారిమళ్లిస్తోందని విమర్శించారు. డెయిరీలో అవినీతిపై విచారణ చేసి నిందితులను శిక్షించాలన్నారు. డెయిరీ ఆస్తులను కాపాడడంతో పాటు సహకార చట్టం పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలు పాల రైతులకు ప్రోత్సాహంగా రూ.5 ఇస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ విధంగా చెల్లించాలన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మోహనరావు

కేరళ ప్రజలకు అండగా నిలవాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

కేరళ ప్రజలకు అండగా నిలవాలని సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కోరారు. కేరళ ప్రజల హక్కులు పరిరక్షించాలి, ప్రత్యామ్నాయ వామపక్షాలను బలోపేతం చేయాలనే నినాదంతో నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు అధ్యక్షతన సిఐటియు, అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కేరళ సంఘీభావ సభను బుధవారం నిర్వహించారు. ఈ సభలో సిఐటియు జిలా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.నాగమణి, ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.మోహనరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్, సిఐటియు సీనియర్ నాయకులు కె.శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిజెపియేతర రాష్ట్ర ప్రభుత్వాలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కేరళలోని సిపిఎం నాయకత్వాన వామపక్ష ప్రభుత్వానికి అనేక ఆటంకాలు, అడ్డంకులు కల్పించిందని తెలిపారు. కేరళ ప్రభుత్వంపై కక్షగట్టి రూ.లక్ష కోట్లకు పైగా రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వకుండా, ఆ రాష్ట్ర అభివృద్ధిని అస్థిరపరిచేందుకు కుయుక్తులు పన్నుతోందన్నారు. అక్షరాస్యతలో, మహిళా సాధికారత, విద్య, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, స్థానిక సంస్థలకు విధులు, నిధులు వికేంద్రీకరించి సుపరిపాలన అందించడంలో దేశంలో అగ్రస్థానంలో పయనిస్తున్న రాష్ట్రం కేరళ అని చెప్పారు. ప్రజానుకూల విధానాలను వామపక్ష ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అసెంబ్లీ పాస్ చేసిన బిల్లులను తొక్కిపెడుతోందని విమర్శించారు. రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి కేంద్ర ప్రభుత్వం విఘాతం కల్పిస్తోందన్నారు. ఆ రాష్ట్రంలో సహకార రంగాన్ని నాశనం చేయడానికి కంకణం కట్టుకుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్రంలోని భారత పెట్రోలియం వంటి భారీ పరిశ్రమలను అమ్మడానికి పూనుకుందన్నారు. త్రివేంద్రం విమానాశ్రయాన్ని అదానీకి అప్పగించిందని, రాష్ట్ర ప్రభుత్వమే కొంటామన్నా నిరాకరించిందని గుర్తుచేశారు. వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడి 400 మంది మృతి చెందారని, మరో వంద మంది ఆచూకీ నేటికీ లభ్యం కాలేదన్నారు. ఇటువంటి తీవ్రమైన దుర్ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించకుండా దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. కేరళలో కనీస వేతనం రోజుకు రూ.600 అయినా, రోజుకు అత్యధిక మంది కార్మికులకు రూ.వెయ్యికి పైగా లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 30 రకాల సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి అన్నిరంగాల కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. 13 రకాల నిత్యావసర సరుకులు ప్రజలకు అతి తక్కువ ధరకు అందిస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతిఒక్కరికీ సొంత ఇంటిని వామపక్ష ప్రభుత్వ హయాంలో కల్పించిందన్నారు. దేశంలోనే రైతులకు అత్యధిక గిట్టుబాటు ధర అందిస్తున్న రాష్ట్రం కేరళ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత చర్యలు విడనాడి చట్ట ప్రకారం రావాల్సిన హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, కె.సూరయ్య, జిల్లా కార్యదర్శి ఎన్.వి రమణ నాయకులు కె.గోపి, టి.ప్రవీణ ఎల్.రామప్పుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు సీనియర్ నాయకులు శ్రీనివాసు

వివరాలను వెల్లడిస్తున్న సిఐ చిన్నంనాయుడు

గంజాయితో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

గంజాయి తరలిస్తున్న ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సిఐ మీసాల చిన్నంనాయుడు తెలిపారు. ఇచ్ఛాపురం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఇచ్ఛాపురానికి చెందిన బోర లోకేష్, కత్తుల అనిల్, కీలు ఢిల్లేశ్వరరావు, ఒడిశాకు చెందిన మునకాల శ్యామ్, మాడా ఆశిష్, కె.సంతు ఒడిశా రాష్ట్రం కె.సువాని గ్రామంలో గంజాయిని కొని తమిళనాడుకు తరలించేందుకు ఇచ్ఛాపురం చేరుకున్నారు. అక్కడ్నుంచి ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా ఎస్ఐ చిన్నంనాయుడు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారి నుంచి 2.350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయికి అలవాటు పడిన నిందితులు వాటిని విక్రయించడం కూడా చేస్తున్నారని చెప్పారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ చిన్నంనాయుడు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి గడ్కరీని కలిసిన శిరీష

వజ్రపుకొత్తూరు : కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో కలిసి పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష బుధవారం ఢిల్లీలో కలిశారు. పలాస నియోజకవర్గం పరిధిలోని వివిధ రహదారులకు సంబంధించి జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని వినతిపత్రం అందజేశారు. నౌపడ నుంచి వెంకటాపురం రహదారిని రెండు వరుసల రహదారిగా, నరసన్నపేట - ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిని ఆరు వరుసలుగా విస్తరణ, సిఎస్‌పి రోడ్డు (కళింగపట్నం - శ్రీకాకుళం - పార్వతీపురం), డిఎన్‌పి రోడ్డు (డి.ఎల్‌పురం పురం - నరసన్నపేట - మెళియాపుట్టి వయా భావనపాడు పోర్టు) మార్గాలను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త వెంకన్న చౌదరి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కె.రమణ, అమలపాడు మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు, చింత నారాయణ తదితరులున్నారు.

కార్పొరేషన్ బలోపేతానికి చర్యలు

ఎపిటిపిసి చైర్మన్ బాబూరావు

ప్రజాశక్తి - పలాస

ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ బలోపేతం చేయాలని ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. విజయవాడ గుణదలలోని ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యాలయంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం బాబూరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎండి గడ్డం శేఖర్‌బాబు (ఐఎఫ్ఎస్), జిఎం హనుమానాయక్ పాల్గొని భవిష్యత్ కార్యచరణ రూపొందించి ఎజెండాలో పొందుపరిచిన అన్ని అంశాలనూ సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం కార్పొరేషన్‌లోని రంగాల్నే కాకుండా మిగతా రంగాల్లో కూడా ప్రవేశించి కార్పొరేషన్ పరిధిని పెంచాలన్నారు. గత మార్చి, ఏప్రిల్ నెలల్లో ఎలక్షన్ కోడ్ వల్ల ఇప్పటివరకు సిమెంట్ సేకరణ చేసి ప్రభుత్వానికి సంబంధించిన డిపార్ట్‌మెంట్‌లకు సబ్సిడీ రేట్లలో అందించలేకపోయామని అన్నారు. కానీ, ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం మరికాస్త ముందుకు వెళ్లి ఎక్కువ స్థాయిలో సిమెంట్‌ని సరఫరా చేసి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచే మార్గాన్ని సూచించారు. అలాగే అభివృద్ధికి కావాల్సిన మార్గాల గురించి చర్చించారు.

'టిడ్కో' లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు

ప్రజాశక్తి- పలాస

టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు తెలిపారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం అర్బన్ హౌసింగ్ గ్రీవెన్స్ నిర్వహించారు. రామకృష్ణాపురం, బొడ్డపాడు-2, తర్లకోట అర్బన్ లే అవుట్లలో ఇళక్ల నిర్మాణాలకు, టిడ్కో ఇళ్ల కేటాయింపులకు సంబంధించి పలు దరఖాస్తులు వచ్చాయి. ముఖ్యంగా అర్బన్ లేఅవుట్లలో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులు, ఇసుక వంటి సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 9 దరఖాస్తులు రాగా, వివిధ శాఖాధికారులతో కమిషనర్ మాట్లాడి పరిష్కార మార్గాలను సూచించారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలు ఇంకా రావాల్సి ఉందని, అందువల్ల డబ్బులను డిపాజిట్ చేసిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

తలసేమియా బాలుడిని ఏడి 'పింఛన్'

ప్రజాశక్తి- కవిటి

ఏడేళ్లుగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న ఆ బాలుడు నాలుగేళ్లుగా పింఛన్ మంజూరు కోసం పోరాడుతున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని తన కుటుంబ నేపథ్యం ఓవైపు రోజురోజుకు క్షీణిస్తున్న ఆరోగ్యం మరోవైపు ఆ బాలుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దీంతో పింఛన్ కోసం అటు అధికారులను, ఇటు నాయకులను సంప్రదించినా ఫలితం లేకపోతోంది. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని వరకకు చెందిన శ్రీను పురియా రాణి పురియా దంపతుల కుమారుడైన ప్రవీణ్ పురియా (7) తలసేమియా వ్యాధితో బాధపడుతున్నాడు. వలస కూలీలుగా హైదరాబాద్‌లో ఉన్న ప్రవీణ్ పురియా తల్లిదండ్రులు సమయానికి బాబుకి రక్తం ఎక్కించడం కష్టంగా మారడంతో మళ్లీ సొంత గ్రామానికి చేరుకున్నారు. రోజురోజుకూ ఆర్థిక సమస్యలు ఎక్కువవడంతో నాలుగేళ్లుగా పింఛను కోసం తిరుగుతున్నారు. అందరూ చేద్దామనే అన్నారు.... కానీ, పింఛను మాత్రం మంజూరు కావడం లేదు. చివరికి పింఛను కోసం మెడికల్ బోర్డు ధ్రువపత్రం అవసరమని, అది ఉంటేనే పింఛను మంజూరవుతుందని స్థానిక అధికారులు చెప్పారు. తమవద్ద తెలంగాణలో మంజూరు చేసిన మెడికల్ ధ్రువపత్రం, బాబు తలసేమియా వ్యాధి ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని వీరు అధికారులకు చెప్పారు.

అవి ఇక్కడ పనిచేయవని, మన అధికారులు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలు కావాలని స్పష్టం చేశారు. దీంతో మెడికల్ బోర్డు ధ్రువపత్రం కోసం శ్రీకాకుళం రిమ్స్ వెళ్లారు బాబు తల్లిదండ్రులు. మెడికల్ బోర్డు ధ్రువం ఇక్కడ అవ్వదని, విశాఖ కెజిహెచ్ కి వెళ్లాలని రిమ్స్ అధికారులు సూచించారు. దీంతో విశాఖ కెజిహెచ్‌కు వెళ్లారు. బాబుకి మూడు నెలలు రక్తం ఎక్కించకుండా వస్తేనే తాము చేసే వైద్య పరీక్షకు పాజిటివ్ వస్తుందని, అలా రావాలని కెజిహెచ్ సిబ్బంది ప్రవీణ్ తల్లి దండ్రులకు సూచించారు. ప్రతి 20 నుంచి 27 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించకపోతే బాబు ప్రాణానికే ప్రమాదం. అలాంటిది మూడు నెలలు ఎక్కించకపోతే బాబు పరిస్థితి ఏంటని ప్రవీణ్ తల్లిదండ్రులు అధికారులను ప్రశ్నించారు. తాము చేసేది ఏమీ లేదని అలా అయితేనే అవుతుందని అక్కడి సిబ్బంది చెప్పారు. దీంతో ఏం చేయాలో తెలియని పరిస్థితిలో ప్రవీణ్ పురియా కుటుంబ సభ్యులు ఉన్నారు. దీనికి తోడు బాబు తల్లి రాణి పురియా ప్రస్తుతం అనారోగ్యానికి గురైంది. కొడుకు వైద్యం చేయించడమే తనకు తలకు మించిన భారమవుతుంటే ఇప్పుడు భార్య కూడా అనారోగ్యానికి గురవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడు శ్రీను పురియా. తమ దయనీయ పరిస్థితి చూసి ఇప్పటికైనా తమను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



బాబుకు రక్తం ఎక్కిస్తున్న వైద్యులు

కాళ్లరిగేలా తిరుగుతున్నాం

ప్రవీణ్ పురియా పింఛను కోసం నాలుగేళ్లుగా కాళ్లరిగేలా తిరుగుతున్నాం. రెక్కాడితే గానీ డొక్కాడని వీరికి ప్రతి22 రోజులకొకసారి రక్తం ఎక్కించడం కష్టంగా మారుతోంది. ఆర్థిక సమస్యలు వేధిస్తున్నాయి. కనీసం పింఛను వస్తే కొంత ఆసరా అవుతుందని ఆశ పడ్డాం. దీని కోసం అప్పటి వైసిపి ప్రభుత్వం, ఇప్పటి కూటమి ప్రభుత్వం నాయకులను కలిశాం. అయినా ఫలితం లేదు. ఇప్పటికైనా పింఛను మంజూరు చేస్తే ఓ నిండు ప్రాణానికి ఆసరా లభిస్తుంది.

\- కాళీ సాహు, బాబు సహాయకుడు

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA.
I.A.273/2024 in O.S.41/2018.

Between:
M. Divya Kumari. ....Petitioner
And:
P. Mallayya And others ....Respondents
To,
R.6: P. Lavanya, W/o Prabhakar, aged 42 years, house-hold duties, permanent resident of Ambusoli village, P.O: Kasibugga, Palasa Mandal, Srikakulam Dist.
R.7: Ch. Deepika, w/o Murali, aged 26 years, house-hold duties, permanent resident of Ambusoli village, P.O: Kasibugga, Palasa Mandal, Srikakulam Dist.

Please take notice that the above named petitioner filed a petition against you and others to condone the delay of 12 days in filing the L.R.petition of 2nd defendant herein and it stands posted to **16-12-2024 at about 10-30 A.M.** in the above court for your appearance, you appear either in person or through your Advocate on that day, failing which the matter will be decided as pere law.

// BY ORDER //

K.S. PRASAD BABU,
ADVOCATE,
MAIN ROAD,SOMPETA-532 284,
SRIKAKULAM DIST.

IN THE HON'BLE COURT OF THE SENIOR CIVIL JUDGE, SOMPETA.
I.A.274/2024 in O.S.41/2018.

Between:
M. Divya Kumari ....Petitioner.
And:
P. Mallayya And others .....Respondents
To,
R.6: P. Lavanya, W/o Prabhakar, aged 42 years, house-hold duties, permanent resident of Ambusoli village, P.O: Kasibugga, Palasa Mandal, Srikakulam Dist.
R.7: Ch.Deepika, w/o Murali, aged 26 years, house-hold duties, permanent resident of Ambusoli village, P.O: Kasibugga, Palasa Mandal, Srikakulam Dist.

Please take notice that the above named petitioner filed an L.R. petition of D.2 in the above suit and it stands posted to **16-12-2024 at about 10-30 A.M.** in the above court for your appearance, you appear either in person or through your Advocate on that day, failing which the matter will be decided as per law.

// BY ORDER //

K.S. PRASAD BABU
ADVOCATE,
MAIN ROAD, SOMPETA-532 284,
SRIKAKULAM DIST.

CHANGE OF NAME

I, **KUMMARI SANTHI BEHERA** (New Name) W/o Kummari Prapulla Behara Previously called KUMMARI SANTHI (Old Name), Resident of Ramakrishnapuram Village, Sompeta Mandal, Srikakulam District, Andhra Pradesh, Now changed my name from **KUMMARI SANTHI** (Old Name) TO **KUMMARI SANTHI BEHERA** (New Name). Hence froth I will be called as **KUMMARI SANTHI BEHERA** (New Name) for all purpose.

CHANGE OF SURNAME

I, **B RAJYALAKSHMI,** spouse of **JC - 442086Y** Rank **SUB Name RAM MOHANA RAO B** resident of Cheemalavlasa (Vill & Post), Amadalavalasa (Mandal), Srikakulam - Dist, Andhra Pradesh - 532185 have changed my name from **B RAJYALAKSHMI** to **BODDEPALLI RAJYA LAKSHMI vide Affidavit No.AP48036888654353W dated 06-12-2024.**

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

వంతెన నిర్మాణానికి శంకుస్థాపన

జలుమూరు : మండలంలోని అంధవరం వద్దద రూ.84 లక్షల నిధులతో చేపట్టనున్న వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 16 నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెల్లానని అన్నారు. దీంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ, ఆర్అండ్‌బి అధికారులు, సచివాలయ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

పాతపట్నం: నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలోని సింగుపురంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించి సిసి రోడ్డును బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృఆద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్ర కుమారి, ఎపిఒ రవి, కలమట భుజంగరావు, చెన్నయ్య పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ రమణ

రోజూ చెత్త సేకరణ చేయాలి

లావేరు: గ్రామ పంచాయతీల్లో ప్రతిరోజు చెత్త సేకరణ చేయాలని డిఎల్‌పిఒ ఐ.వి.రమణ అన్నారు. బుధవారం మండల కేంద్రం లావేరులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ తయారు చేసి సేల్ చేయాలని తడిచెత్త, పొడిచెత్త వేరు చేయడం విధిగా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఇఒపిఆర్‌డి వి.విశ్వేశ్వరరావు, కార్యదర్శి బి.దాలినాయుడు, సిబ్బంది ఉన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

టెక్కలి : జనవరి 5,6 తేదీల్లో కాకినాడలో నిర్వహించనున్న యుటిఎఫ్ రాష్ట్ర సమావేశాలకు ఉపాధ్యాయులు తరలిరావాలని మండలశాఖ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వైకుంఠరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని చాకిపల్లి, లింగాలవలస, సీతాపురం, పోలవరం హైస్కూళ్లను బుధవారం సందర్శించి ఉపాధ్యాయులకు ఆహ్వానం పలికారు. ఈయనతో పాటు అధ్యక్షులు పి.గణపతిరావు, గౌరవాధ్యక్షులు మారం కుమారస్వామి, రోణంకి విజయ్ కుమార్, ఆరుణకుమార్, డొంకాన పాపారావు, ఎన్.కృష్ణారావు పాల్గొన్నారు.

డిజిటల్ అసిస్టెంట్లతో కోటేశ్వరరావు

డిజిటల్ అసిస్టెంట్ల సంఘ అధ్యక్షునిగా కోటేశ్వరరావు

ప్రజాశక్తి- రణస్థలం

మండలం డిజిటల్ అసిస్టెంట్ల సంఘం మండల అధ్యక్షుడిగా మరువాడ డిజిటల్ అసిస్టెంట్ సిహెచ్ కోటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఎంపిడిఒ కార్యాలయం సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ డిజిటల్ అసిస్టెంట్ల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అవకాశం కల్పించిన అధికారులకు, సహ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షునికి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, ఎఒ ధనుంజయరావు, కార్యదర్శులు చంద్రశేఖర్, నారాయణమ్మ, ఆదినారాయణ, సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వజ్రపుకొత్తూరు: మండలంలోని గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డి.వినయ్ కుమార్ ఆధ్వర్యాన సిబ్బంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా 123 మంది విద్యార్థుల ఎత్తు, బరువు, హిమోగ్లోబిన్, చూపు పరీక్షలను నిర్వహించారు. వైద్య పరీక్షల వివరాలను రికార్డు చేసి అవసరమైన మందులు విద్యార్థులకు అంది స్తామని వైద్యులు తెలిపారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసు కోవాలని వైద్యులు సూచించారు. ప్రధానోపాధ్యాయుడు కె.హరిబాబు, హెల్త్ సూపర్‌వైజర్ బమ్మిడి తేజ్యం, ఎంఎల్‌హెచ్‌పిలు సాయి లలిత, సిహెచ్. రాజీవ్, మణిరత్నం, ఆరోగ్య కార్యకర్తలు మేరీ, కె.లత, విజయ, రోహిణి, ఆశా కార్యకర్తలు అమరావతి, కృష్ణవేణి, జానకి, స్వప్న పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

టెక్కలి రూరల్: టెక్కలి నియోజకవర్గం నూతన వైసిపి పార్టీ కార్యాలయాన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ బుధవారం ప్రారంభించారు. టెక్కలి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యాన అట్టహాసంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు అందరమూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన పోరాడి ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కృష్ణదాస్

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు చెక్

పోలాకి : వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

ప్రజాశక్తి- పోలాకి

రెవెన్యూ సదస్సులు నిర్వహించి 45 రోజుల్లో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మండలంలోని మబగాంలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశాన్ని తహశీల్దార్ ఎం.సురేష్‌కుమార్ చదివి వినిపించారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్వేయర్ వెంకటరమణ, విఆర్‌ఒలు, సచివాయల సిబ్బంది పాల్గొన్నారు.

జలుమూరు : మండలంలోని అంధవరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఎమ్మెల్యే పాల్గొని రైతుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

కవిటి: రెవెన్యూ సదస్సులతో ఎప్పటినుంచో పరిష్కారం కాని భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహశీల్దార్ మురళీమోహన్ అన్నారు. కవిటిలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది రైతుల నుంచి 42 వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో డిటి ఎం.కృష్ణమూర్తి, ఆర్ఐ కె.రమణమూర్తి, సర్వేయర్ మల్లికార్జున పాణిగ్రాహి, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, నాయకులు బెందాళం రమేష్, ఆరింగి మధు, సీపాన వెంకటరమణ, రంగా రౌలో, ఆరింగి త్రివిక్రమరావు, బెందాళం తిరుమలరావు పాల్గొన్నారు.

లావేరు: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ వై. జోగారావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో రెవెన్యూ సదస్సు బుధవారం నిర్వహించారు. ఆన్‌లైన్‌లో పేర్లు తప్పుగా నమోదు అయితే సరి చేసుకునేందుకు గ్రామసభల్లో ఫిర్యాదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ కొల్లి ఎల్లమ్మ, సర్పంచ్ ప్రతినిధి కొల్లి రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి బోర పారోతి, విఆర్‌ఒ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి : మాట్లాడుతున్న తహశీల్దార్ మురళీమోహన్

నౌపడ: భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ రమేష్ కుమార్ అన్నారు. సంతబొమ్మాళి మండలం నౌపడలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుగ్గు స్వరూప్ రెడ్డి, నాయకులు చెన్నూరు బాజ్జి, వాడరేవు కృష్ణారావు, కర్రి బాలకృష్ణ, మండల సర్వేయర్ సుభాష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎ-గ్రేడ్ తప్పనిసరి

కవిటి: మండలంలోని ప్రతి గ్రామ సంఘమూ ఎ-గ్రేడ్‌లో ఉండాలని, ప్రతి మహిళా తన జీవనోపాధి మెరుగు పర్చుకునేలా మండల సమైక్యలో అన్ని గ్రామ సంఘాలు తయారు కావాలని క్లస్టర్ ఏరియా కో-ఆర్డినేటర్ సిహెచ్.రామ్మోహనరావు అన్నారు. కవిటి మండల మహిళా సమైక్య భవనంలో బుధవారం ఎంఎంఎస్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎస్‌బిఐ మేనేజర్ అశోక్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రతి మహిళనూ లక్షాధికారిని చేసే లక్ష్యంతో బ్యాంకు నుంచి స్వయంసిద్ధి రుణాలు మంజూరు చేస్తున్నామని, వీటిని మహిళా సమైక్య సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామ సంఘంలోని అన్ని రకాల అప్పులను వంద శాతం చెల్లిస్తూ బ్యాంకు నుంచి స్వయంసిద్ధి రుణాలు తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ కో-ఆర్డినేటర్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎపిఎం గోవింద్, స్త్రీ నిధి మేనేజర్ రాము, సిసిలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఎంకు సన్మానం

వజ్రపుకొత్తూరు: వెలుగు ఎపిఎం గొడబ ప్రసాదరావుకు ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ జ్ఞాపికతో సత్కరించారు. శ్రీకాకుళంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రీజినల్ బిజినెస్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని స్టేట్ బ్యాంకు మేనేజర్లు సెర్ప్ ఎపిఎంలతో బుధవారం సమీక్షించారు. అర్హులందరికీ పిఎంఎఫ్ఎంఇ, పిఎంఇజిపి, ముద్ర, స్వయం సిద్ధ తదితర రుణాలు అందజేతపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులను చేర్చడంలో ప్రతిభ కనబరిచిన ఎపిఎం సేవలను గుర్తించి అధికారులు సత్కరించారు.

ఆర్థికసాయం అందజేత

కోటబొమ్మాళి: మండలంలోని సరియాబొడ్డపాడుకు చెందిన రోణంకి యుగంధర్‌కు ఫైలేరియా కారణంగా అనవసర కండర కణజాలం విపరీతంగా పెరిగి కుడికాలు మొత్తం తీవ్రంగా వాచిపోయింది. ఆరు నుంచి ఎనిమిది ప్లాస్టిక్ సర్జరీలు అసరమని వైద్యులు చెప్పడంతో 90 రోజులుగా ఆస్పత్రిలోనే ఉండి తల్లిదండ్రులు వైద్యం చేయించారు. ప్రస్తుతం మందులు కొనుక్కోవడానికి ఇబ్బంది పడు తున్నారు. విషయం తెలుసుకున్న టెక్కలి అభయ యువజన సేవాసంఘం ఆ కుటుంబ సభ్యులకు మందుల ఖర్చు నిమిత్తం రూ.10 వేలును అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు బుధవారం అందజేశారు. అభయం సేవా సంఘం ట్రెజరర్ శ్రీనివాస్ బెహర, సంఘ సభ్యులు బోయిన నాగరాజు, రాజేష్, శంకర్, విశ్వేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కొత్తూరు: మండలంలోని అఫీషియల్ కాలనీకి చెందిన బుడమూరు కుమార్ తీవ్రమైన అనారోగ్యానికి గురై కాలికి రక్త సరఫరా కాకపోవడంతో అత్యవసర శస్త్రచికిత్స ద్వారా ఇటీవల కాలు తీసి వేయడంతో ఆస్పత్రి ఖర్చుల కోసం శ్రీ భగత్‌సింగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు బుధవారం ఆయన ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పి రూ.20 వేలు చెక్కును అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ దాసునాయుడు, ట్రస్టు సభ్యులు కేశవ్, ఉపేంద్ర, పోలినాయుడు, ఎస్.హరి తదితరులున్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ఇచ్ఛాపురం ఇచ్ఛాపురం, కవిటి రెండు మండలల పాస్టర్లు ఫెలోషిప్ క్రిస్మస్ మహోత్సవ వేడుకలు బుధవారం రాత్రి నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు పాల్గొని మాట్లాడారు. ముఖ్యవక్తగా బిషప్ టె కె.ఆర్.సింగ్ క్రిస్మస్ సందేశం ఇచ్చారు. సభాధ్యక్షులుగా బిషప్ డి.ఎస్.వి.యస్.కమార్ వ్యవహరించారు. ప్రత్తి విజయకుమార్, ఎం.తాతాజీబాబు, పిట్టా మామయ్య, జిల్లా క్రిష్టియన్ మైనారిటీ సెల్ డి.ఎలీయా, వైస్ చైర్మన్ భారతీదివ్య, కౌన్సిలర్ లీలారాణి, రాణి, ప్రత్తి అన్వేష్, బి.ప్రభుదాసు, సుందర్రాజు, పాలు, బిమ్మో బెహరా పాల్గొన్నారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు.

వేడుకల్లో పాల్గొన్న విజయ, రామారావు

రికార్డులు కాల్చివేత!

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి వంశధార డివిజన్ ఇంజినీరింగ్ కార్యాలయానికి సంబంధించిన కొన్ని రికార్డులు బుధవారం కాల్చివేశారు. దీంతో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కార్యాలయానికి సంబంధించిన రికార్డులు ఆవరణలోని ఇఇ కార్యాలయం వెనుక భాగంలో కాల్చివేశారు. అయితే అవి ముఖ్యమైన రికార్డులని పలువురు అభిప్రాయపడుతున్నారు. కార్యాలయానికి సంబంధించిన పనులు కొన్నేళ్లు ఏమీ చేపట్టలేదు. అలాగని అధికారుల పనితీరుపై ఎటువంటి ఆరోపణలు లేవు. ఇటువంటి క్రమంలో కార్యాలయం ఆవరణలో పనివేళల్లో రికార్డులు కాల్చివేయడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమై సంబంధిత కార్యాలయ ఇఇ శేఖరరావుని వివరణ కోరగా, ఈ నెల 14న నిర్వహించనున్న నీటి సంఘ ఎన్నికల నేపథ్యంలో సమావేశాల నిర్వహణకు తమ కార్యాలయంలోని గదిని శుభ్రం చేశామని, ఈ తరుణంలో ఖాళీగా ఉన్న చెత్త కాగితాలను కాల్చివేశామని తెలిపారు.

రికార్డులు కాల్చిన ప్రదేశం

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రవికుమార్

అన్నదాతకు అండగా ఉంటాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని బొడ్డేపల్లి పేటలో ఉన్న జగనన్న ప్రజాసేవ కార్యాలయం వద్ద వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నదాతకు అండగా వైసిపి పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద రైతులతో ర్యాలీ నిర్వహించి వినతిపత్రాలను అందించడం జరుగుతుందని తెలిపారు. తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.20 వేలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ధాన్యానికి కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందేనని, దళారీ వ్యవస్థను తొలగించాలని, తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలన్నారు. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి రైతులపై అదనపు భారాన్ని మోపే చర్యలను మానుకోవాల న్నారు. కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్, వైసిపి నాయకులు దుంపల చిరంజీవి, రమేష్, పొడుగు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పాతపట్నం: ఈనెల 13న రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతులకు అండగా వైసిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక వైసిపి కార్యాలయం వద్ద పోస్టర్‌ను నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐదు మండలాల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

బూర్జ : నోటిఫికేషన్‌ను ప్రదర్శిస్తున్న ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి

నీటిసంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి- బూర్జ

మండలంలో నీటి సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం చేశామని ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం స్థానిక ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయం, జెడ్‌పిహెచ్ స్కూల్ వద్ద నోటిఫికేషన్ అంటించడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు నియమ నిబంధనలను అనుసరించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే ఎంపిడిఒ కార్యాలయంలోగాని, తహశీల్దార్ కార్యాలయంలోగాని సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.

ఇచ్ఛాపురం : ఈ నెల 14న నిర్వహించనున్న నీటి సంఘాల ఎన్నిలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తహశీల్దార్ ఎన్.వెంకటరావు అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బంది బుధవారం శిక్షణ ఇచ్చారు. ఎన్నికలకు సంబంధించిన పబ్లికేషన్ నోటీసును అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎ-ఫారాన్ని మండల తహశీల్దార్ కార్యాలయం బెల్లుపడ సచివాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పబ్లికేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు అన్ని గ్రామ పంచాయతీల్లో దండోరా వేయించామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామారావు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తోపుడుబళ్ల వ్యాపారుల పొట్ట కొట్టొద్దు

టెక్కలి రూరల్: టెక్కలి పట్టణంలో తోపుడు బలు, ఇతర ఫుట్‌పాత్ వ్యాపారులు పొట్ట కొట్టొదని సిఐటియు నాయకులు నంబూరి షణ్ముఖరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సిఐటియు కార్యాలయంలో తోపుడు బల్లు వ్యాపారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ ఇదే పద్ధతి అనుసరిస్తుందన్నారు. పట్టుమాదేవి గట్టుపైన ఉన్న వారిని కదిలించి అధికార పార్టీ కార్యకర్తలకు అప్పగించాలని చూస్తున్నారని విమర్శించారు. పాత బస్టాండ్‌లోకి అయినా ఓ క్రమపద్ధతిలో మార్కెట్ నిర్మాణం చేయలేదన్నారు. కనీసం రైతుబజార్ కూడా నిర్మించలేదన్నారు. పేదలతో ఓట్లు వేయించుకున్న వారు సమస్యలు వస్తే పట్టించుకోకపోవడం సరికాదన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా, ఉపాధి అవకాశాలు చూపకుండా పేదల బతుకులపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రత్యామ్నాయం చూపకుండా ఖాళీలు చేయించడం పేదల వ్యతిరేక చర్య అని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి యల్లయ్య, ఉర్జాన మాధవరావు, ఆర్.వరదరాజులు, లక్కోజి తిరుపతి, కె.ఉపేంద్ర, వి.పురుషోత్తం, కామరాజు, గిన్ని త్రినాథ్, కె.సింహాచలం, కారుణ్య రామచంద్రరావు, ప్రేమనంద పాల్గొన్నారు.

మాట్లాడుతున్న షణ్ముఖరావు

మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం

ఆమదాలవలస : మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

అందరం కలిసి మాదక ద్రవ్యాలు వినియోగంపై ఉక్కుపాదం మోపుదామని స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, విక్టర్ జూనియర్ ప్రయివేటు కళాశాల విద్యార్థులతో కలిసి కోటబొమ్మాళి మెయిన్ రోడ్డులో యువత మేలుకో, మాదకద్రవ్యాల వినియోగంవద్దు... సంతోషకరమైన జీవితం ముద్దు అంటు నినాదాలు చేస్తూ శనివారం ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదవద్రవ్యాలు వినియోగం వల్ల శారీరక సమస్యలు, గుండె జబ్బులు ఎక్కువగా వ్యాప్తి చెంది మృతి చెందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయిని ఎవరైన విక్రయించినా, సరఫరా చేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అలాగే సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎటిఎం పిన్, బ్యాంకు ఖాతా వివరాలు, ఒటిపిలు ఎవ్వరికీ చెప్పొద్ద న్నారు. మైనర్లు వాహనాలు నడపడం నేరమని అన్నారు.

ఆమదాలవలస: మహిళలు సోషల్ మీడియాపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె.వెంకటేష్ అన్నారు. బుధవారం మండలంలోని గాజుల కొల్లివలస పంచాయతీ పరిధిలోని శ్రీహరిపురంలో ఎస్‌పి ఆదేశాల మేరకు సంకల్పం పేరిట మహిళల భద్రత, మాదకద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాలలో వ్యక్తిగత సమాచారాన్ని, పోస్టులను షేర్ చేయరాదన్నారు. ఆకతాయిలు, ఇతరత్రా వేధింపులకు గురైతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటిఎం కేంద్రాల వద్ద గుర్తు తెలియని వ్యక్తులకు కార్డు ఇచ్చి డబ్బులు డ్రా చేయమని కోరరాదన్నారు. గుర్తింపు లేని, గుర్తు తెలియని వ్యక్తులు నిర్వహించే చిట్ ఫండ్‌లలో చిట్స్ కట్టి మోసపోవద్దని సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు విక్రయించే వారి వివరాలు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, పోలీసులు

పాతపట్నం: సైబర్ నేరాటాపై అవగాహన కల్పించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ లావణ్య అన్నారు. సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక విక్టరీ స్కూల్‌లో బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడు వ్యసనాల వల్ల భవిష్యత్ నాశనమవుతుందని అన్నారు. అనవసర ఫోన్ కాల్స్‌కు జవాబు ఇవ్వొద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఫోన్లో బెదిరించినా వెంటనే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. క్రమశిక్షణతో మెలగాలని హితవుపలికారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకరనారాయణ, తారకేశ్వరరావు, అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుర్తు తెలియని మృతదేహం

పలాస : పలాస రైల్వే స్టేషన్ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి బుధవారం మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతిని చేతిపై పోల్ల దుర్యోధన, బోరుభద్ర అని రాసి ఉందని, ఆయన ఫొటోను గుర్తించిన వారు 6309990825, 7989386680 నంబర్లకు, కాశీబుగ్గ పోలీసులకు తెలియజేసి మృతదేహాన్ని తీసుకెళ్లాలని సూచించారు.

ఎక్సైజ్ కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి- పలాస

మండలం గరుడకండి పాత జాతీయ రహదారి చిన్నబడాం కాగితాల ఖానా వద్ద బుధవారం సాయంత్రం కారు, ద్విచక్ర వాహనం ఎదురు ఎదురుగా ఢీకొన్న సంఘటనలో పలాస ఎక్సైజ్ కానిస్టేబుల్ గరుడకండికి చెందిన అంపోలు చందుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురై రోడ్డుపై పడి ఉన్న చందుకు అటువైపు నుంచి వస్తున్న గరుడకండి గ్రామస్తులకు చెందిన ఆటోలో పలాస ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. చందు తండ్రి ఎక్సైజ్‌శాఖలో పనిచేస్తూ మృతి చెందడంతో డెత్ కోటాలో చందుకు ఉద్యోగం లభించింది. పలాస ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. చందు ఇటీవల అయ్యప్ప మాల ధరించి, శబరిమలై వెళ్లి తిరిగి వచ్చాడు. చందు స్వగ్రామం గరుడకండిలో తల్లి జ్యోతితో కలిసి నివాసం ఉంటున్నాడు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి- పాతపట్నం

బియ్యం స్వాధీనం చేసుకున్న డిటి

మండలంలోని తెంబూరులో బోయిన ఫాల్గుణరావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 2.13 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పాతపట్నం సివిల్ సప్లయి డిటి ప్రసాద్ బుధవారం పట్టుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి బియ్యాన్ని స్వాధీన పరుచుకున్నారు. ఇతనిపై గతంలోనూ పలు కేసులు ఉన్నా... చట్ట వ్యతిరేక అక్రమ రవాణా వస్తువులు చేస్తున్నారని డిటి తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అమ్మినా, విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక విఆర్‌ఒ ఆర్.ఈశ్వరరావు, ఎఆర్ఎ బాబూరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

లేఅవుట్ల పరిశీలన

ప్రజాశక్తి- పలాస

అనుమతులు లేని లేఅవుట్లలో ప్రజలు స్థలాలు కొనుగోలు చేయవద్దని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు తెలిపారు. పలాస, కాశీబుగ్గ జంట పట్టణాల్లో లేఅవుట్లను బుధవారం పరిశీలించారు. అలాగే పూజారి వీధి, న్యూ కాలనీ, గాంధీ నగర్, వివేకానంద కాలనీ, ఉదయపురం, గోడగాలవీధి, శివాజీ నగర్, నేతాజీనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. మెరుగైన శానిటేషన్‌కు సిబ్బందికి తగు సూచనలు చేశారు. మున్సిపల్ యాక్టు ప్రకారం భవన నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు.

విలేకరి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండల కేంద్రం జెఆర్.పురం పంచా యతీకి చెందిన ప్రజాశక్తి విలేకరి సనాపతి వరప్రసాద్ తండ్రి నరసింగరావు మంగ ళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు వారిని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు. ఆయన వెంట డిజిఎం ఆనందరావు, పిన్నింటి బానోజీ నాయుడు, నారాయణ శెట్టి శ్రీనివాసరావు, ముక్కు ఆదినారాయణ, టంకాల మౌళీశ్వరరావు, ముక్కు నారాయణరావు, విలేకరులు గేదెల చిన్ననాయుడు, కొన్ని వెంకట్రావు, తిప్పాన బాబురావు తదితరులున్నారు. అదే విధంగా ఎంపిపి ప్రతినిధి పిన్నింటి సాయికుమార్ పరామర్శించారు. ఆయనతో పాటు జెపిఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి రాయపురెడ్డి భుజంగారావు, వైసిపి కార్యకర్తలు పరామర్శించారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస : పట్టణంలోని పారిశ్రామికవాడలో ఉన్న 33/11 కె.వి ఇండోర్ సబ్-స్టేషన్‌లో మరమ్మతులు, చెట్టు కొమ్మలు తొలగించుట కారణంగా ఈనెల 13న విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కనుగుల వలస, వెంగళరావు కాలనీ, ఎంపిడిఒ కార్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఇండస్ట్రియల్ ఏరియా, ప్రశాంతి నగర్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని తెలిపారు. ప్రజలు విద్యుత్‌శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.

పాతపట్నం: పాతపట్నం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పాతపట్నం, బూరగాం, కాగువాడ, కొరసవాడ, బోరుభద్ర, గురండి, బగదల, గోపాలపురం, సీతారాంపల్లి, చంగుడి, సరాలి, తిడ్డిమి, రంకిని, సూర్యనారాయణపురం, దాసుపురం తదితర ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్టు ఇఇ జి.శంకరరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థినులకు రంగవల్లుల పోటీలు

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రంగవల్లుల పోటీలు బుధవారం నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థినులు పోటీ పడ్డారు. చదువుకునే వయసు నుంచే పోటీతత్వంతో పాటు పనిలో నైపుణ్యం ఉండాలని ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబూరు గోవిందమ్మ అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, కో-ఆర్డినేటర్ వి.లూక్‌పాల్, ఎ.రామారావు పాల్గొన్నారు

తహశీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

పర్లాకిమిడి : గజపతి జిల్లా కాశీనగర్ తహశీల్దార్ సుధీర్ కుమార్ నంద బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు పనిచేసిన సుధీర్ కుమార్ నంద భరగడ్‌కు బదిలీ అయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా సుధీర్ కాశీనగర్ నంద ఇక్కడకు వచ్చారు. ఈ మేరకు సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.